434) శంకరాభరణం

ప॥ ఇన్నిటా నారయక యెఱుకేది। వెన్నునికృపగా వెలసేది॥

చ॥ కోపము మతిలో గుంచినపుడు వో। పాపము లన్నియు బాసేది।
జీవులయాసలు దీరినపుడు వో। తాపత్రయములు దలగేది॥

చ॥ ఘనకర్మంబులు గడచినపుడు వో। వెనుకొను భవములు విడిచేది।
మునుకొని యింద్రియములు వీడినబో। పనివడి విరక్తి బలిసేది॥

చ॥ ఆకటిరుచు లివి యణగినపుడు వో। చేకొను సుఖమును జెందేది।
యీాకడ శ్రీవేంకటేశ్వరుశరణము। పైకొనినను బో బదికేది॥